NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2013

# TELUGU HOME LANGUAGE: PAPER I

Time: 2 hours | 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 7 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be written in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

1. వ భాగము

## గ్రహించుట

ఈ క్రింది ఇచ్చిన "మన దేశం" చదివి సారాంశాన్ని గ్రహించి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## మన దేశం



మనది భారతదేశం. మనం భారతీయులం. ఒకప్పుడు భరతుడు అనే చక్రవర్తి ఈ దేశాన్ని పరిపాలించాడు. అందువలన ఈ దేశానికి భారతదేశం అన్న పేరు వచ్చింది. హిందూదేశం అని కూడా మన దేశానికి పేరుంది. హిందు, సింధు నుంచి ఏర్పడిన పదం. సింధూ నది ప్రవహించే దేశం కాబట్టి హిందూదేశం అని పేరు వచ్చింది. భారతదేశం వివిధ జాతులకు, భాషలకు నిలయం. ఎన్నో మతాలకు, రకరకాల ఆచార వ్యవహారాలకు ఈ దేశం వాసికెక్కింది. భారతదేశ పటం చూస్తే దాని భౌగోళిక స్వరూపం ఎంత అందంగా ఉందో తెలుస్తుంది.

భారతదేశం ప్రకృతి స్వరూపం కూడా ఎంతో సుందరంగా ఉంటుంది. ఎత్తైన పర్వతాలు, లోయలు, నదులు, అడవులు, పచ్చిక బీళ్లు దేశం అంతటా వ్యాపించి ఉన్నాయి. దేశానికి ఉత్తరాన పెట్టని కోట గోడలలాగా ఎత్తైన హిమాలయ పర్వతాలున్నాయి.

దేశానికి మధ్య వింధ్య పర్వతాలున్నాయి. వింధ్యకు ఉత్తరాన ఉన్న ప్రాంతాన్ని ఉత్తర భారతదేశమని, దక్షిణాన ఉన్న ప్రాంతాన్ని దక్షిణ భారతదేశమని పిలుస్తున్నాం. దక్షిణ భారతదేశంలో దక్కన్ పీఠభూమి ఉంది. ఇది ఎత్తైన విశాలమైన ప్రాంతం. మన దేశానికి దక్షిణాన హిందూ మహా సముద్రం, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం ఉన్నాయి. మూడువైపులా ఉన్న సముద్రాలు వేల సంవత్సరాలుగా విదేశాలతో వ్యాపారం చేయడానికి ఉపయోగపడుతున్నాయి. దేశ భద్రతకు, రకరకాల ఉత్పత్తులకు ఈ సముద్ర తీరాన్ని ఉపయోగిస్తున్నాం. హిమాలయాల్లో పుట్టి ప్రవహించే గంగ, యమున, బ్రహ్మపుత్ర నదులు, దక్షిణాన ప్రవహించే గోదావరి, కృష్ణా నదులు, మన దేశాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయి. వీటిపై నిర్మించిన ప్రాజెక్టులు బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నాయి. పంటలకు నీటిని అందిస్తున్నాయి. జలవిద్యుత్తు ఉత్పత్తికి దోహదపడుతున్నాయి. రవాణాకు, మత్స్య పరిశ్రమకు సహకరిస్తున్నాయి.

మన దేశానికి ఉత్తరాన సింధూ నదీ ప్రవహించే ప్రాంతంలో హరప్పా, మొహంజోదారోలలో మన ప్రాచీన నాగరికత అవశేషాలు కనిపిస్తాయి. ఈ నాగరికత ప్రపంచంలోనే ప్రాచీనమైన నాగరికతలలో ఒకటి. సుమారు మూడున్నర వేల సంవత్సరాలకు పూర్వం ఈ నాగరికత వికసించింది. చక్కగా ఒక పద్ధతిలో నిర్మించిన నగరాలు, ఇటుకలతో కట్టిన ఇళ్ళు, మట్టిపాత్రలు, వస్త్రాల తయారీ చాలా అభివృద్ధి చెందిన దశలో ఇక్కడ కనిపిస్తాయి.

ప్రపంచంలోనే చాలా ప్రాచీనమైన సాహిత్యం భారతదేశంలో కనిపిస్తుంది. కొన్ని వేల సంవత్సరాలకు మునుపు వేద సాహిత్యం ఇక్కడ పుట్టింది. రామాయణ, భారత ఇతిహాసాలు, భాగవతం మొదలైన పురాణాలెన్నో ఇక్కడ వెలిశాయి. కాళిదాసు మహాకవిగా తన రచనలతో విదేశీయులను కూడా ముగ్ధులను చేశాడు. భవభూతి, భారవి, భట్టబాణుడు ప్రసిద్ధి పొందిన భారతీయ కవులు. పైశాచీ భాషలో రాసిన బృహత్కథ ప్రపంచ కథా సాహిత్యంలోనే వాసికెక్కింది. వెయ్యి సంవత్సరాలకు పైగా భారతదేశంలోని అనేక భాషలలో గొప్ప సాహిత్యం వచ్చింది. తిరువళ్ళువర్, జ్ఞానదేవ్, తుకారాం, కబీరు, వేమన, వీరబ్రహ్మం వంటి ప్రజాకవులు ప్రజలలో చైతన్యం కలిగించారు.

భారతదేశం కళలకు కాణాచి. అజంతా ఎల్లోరాలు, శిల్ప చిత్ర కళలకు, అమరావతి శిల్ప సంపదకు చెప్పుకోతగ్గవి. కథక్, మణిపురి, ఒడిస్సి, భరతనాట్యం, కథాకళి, కూచిపూడి నృత్య విధానాలు ప్రపంచంలోనే

మణిపురి, ఒడిస్సి, భరతనాట్యం, కథాకళి,






పేరు పొందాయి. హిందుస్తానీ, కర్ణాటక సంగీత రీతులు కూడా చెప్పుకోతగ్గవి. తాన్‌సేన్, త్యాగయ్యల నుండి నేటి యం.యస్. సుబ్బలక్ష్మి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ వరకు దేశాన్ని, ప్రపంచాన్ని తమ సంగీతంతో అలరించినవారే. ఉత్తర భారతంలో హిందుస్తానీ సంగీతం, దక్షిణ భారతంలో కర్ణాటక సంగీతం ప్రసిద్ధి పొందాయి.

మన సుందర భారత భూమిని అన్ని విధాల సుసంపన్నం చేసుకోవలసిన కర్తవ్యం మనందరి మీద ఉంది. మన సంస్కృతిని, వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది.

1.1 పాఠంలోని మొదటి రెండు పేరాలను చదవండి.
కింది ఖాళీలను పూరించండి.

1.1.1 మన దేశానికి భారతదేశం అన్న పేరు వచ్చింది.
కారణం ________________ (2)

1.1.2 హిందు ______________ పదం నుంచి ఏర్పడిన పదం. (2)

1.1.3 భారత దేశ పటం చూస్తే దాని ______________ ఎంత అందంగా ఉందో తెలుస్తుంది. (2)

1.1.4 భారత దేశం ______________ కూడా ఎంతో సుందరంగా ఉంటుంది. (2)

1.1.5 దేశానికి ఉత్తరాన ______________ గా ________ హిమాలయ పర్వతాలున్నాయి. (2)

1.2 కింది పదాలను గమనించండి. రెండింటిని ఒకే వాక్యంలో రాయండి.

ఉదా : దినం - సుదినం

- మనకు స్వాతంత్ర్యం వచ్చిన దినం ఎంతో సుదినం.

ఉదా :అందం - వికారం

అందమైన మొక్కను పెరికి వేయడం వికారమైన పని.

1.2.1 తీరం - దూరం (2)

1.2.2 తూర్పు - పడమర (2)

1.2.3 స్వదేశం - విదేశం (2)

1.2.4 ప్రాచీనం - ఆధునికం (2)

1.3 ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

1.3.1 మన దేశానికి భారతదేశం, హిందూ దేశం అని పేర్లు ఎందుకు వచ్చాయి? (2)

1.3.2 మీకు తెలిసిన కొన్ని భాషల పేర్లు రాయండి. (2)

1.3.3 మీ పాఠశాల ఎల్లలు రాయండి. (2)

1.3.4 మీ ప్రాంతంలో గల చెరువు లేక నది ఉపయోగాలు రాయండి. (2)

1.3.5 వేమన, కబీరు, తిరువళ్ళువర్ మొదలైనవారిని ప్రజాకవులని ఎందుకు అంటారు
ప్రజా కవుల పేర్లను రాయండి. (2)

1.3.6 భారతీయులను 'భిన్నత్వంలో ఏకత్వం' కలవారని ఎందుకు అంటారు? (2)

**[30]**

IEB Copyright © 2013

2. వ భాగము

ఈ క్రింద ఇచ్చిన పేరాను 1/3 వంతుకు తగ్గించి వ్రాయండి :

## మా ఇల్లు



నా పేరు రమ. నేను రెండవ తరగతి చదువుతున్నాను. మా ఇల్లు చాలా అందంగా ఉంటుంది. మా ఇంట్లో మా అమ్మ నాన్న, నేను తమ్ముడు ఉంటాం. మా అమ్మా నాన్న మమ్మల్ని ఎంతో ముద్దుగా చూసుకుంటారు. మా నాన్న బొమ్మలు ఇస్తారు. మేము వాటితో ఆడుకుంటాం. అమ్మ మిఠాయిలు పెడుతుంది. వాటిని ఇంట్లో అందరం తింటాం.

మా ఇంటి వెనక పెరడు ఉంది. అందులో రకరకాల పూలమొక్కలు ఉన్నాయి. అవి రోజూ పూలు పూస్తాయి. కొబ్బరి చెట్లూ, జామ చెట్లూ కూడా ఉన్నాయి. కొబ్బరి బోండాలు, జామ పండ్లు అంటే మాకెంతో ఇష్టం.

మా ఇంటి పెరట్లో ఒక బావి ఉంది. మేము రోజూ ఆ బావిలోని నీళ్ళు తోడి పూలమొక్కలకూ, చెట్లకూ పోస్తాం. కూరగాయల మొక్కలు కూడా పెరట్లో పెంచుతాం. బెండకాయలు, టమాటాలు, వంకాయలు, చిక్కుడు కాయలు బాగా కాస్తాయి. తోటకూర, గోంగూర, మెంతికూర కూడా పెరట్లో పెరుగుతాయి.

మా ఇంటి ముందు పెద్ద వేప చెట్టు ఉంది. మేము దాని నీడలో ఆడుకుంటాం. అందుకే మా ఇల్లంటే మాకెంతో ఇష్టం.



**[10]**

3. వ భాగము

వ్యాకరణము

3.1 తెలుగులో నామవాచకమును వ్రాయండి.

| | | |
|---|---|---|
| I | 3.1.1 | (1) |
| you | 3.1.2 | (1) |
| he | 3.1.3 | (1) |
| they | 3.1.4 | (1) |
| those | 3.1.5 | (1) |

3.2 క్రియలు : కాలములు

3.2.1 వర్తమాన కాలములు

ఉదా : I am eating = నేను తింటున్నాను.

| | | |
|---|---|---|
| You are eating = | (a) | (1) |
| He is eating = | (b) | (1) |
| We are eating = | (c) | (1) |

3.2.2 భవిషత్ కాలము

ఉదా : I will buy = నేను కొంటాను.

| | | |
|---|---|---|
| She will buy = | (a) | (1) |
| We will buy = | (b) | (1) |
| They will buy = | (c) | (1) |

3.2.3 భూత కాలము

ఉదా : I went = నేను వెళ్లాను

| | | |
|---|---|---|
| You went = | (a) | (1) |
| She went = | (b) | (1) |
| They went = | (c) | (1) |

IEB Copyright © 2013

3.3 సంధులు

క్రింద ఇచ్చిన పదములను ఒక పదముగా వ్రాయండి.

ఉదా : వండిన + అప్పుడు = వండినప్పుడు

కూర + కాయలు = 3.3.1 (2)

పోయిన + అప్పుడు = 3.3.2 (2)

వాళ్ళు + అందరు = 3.3.3 (2)

3.4 క్రింది వాక్యములను తిరిగా సరిగా వ్రాయండి.

ఉదా : బొమ్మమీదగోడ → గోడమీద బొమ్మ

చేపలు నిండా సముద్రములో.

3.4.1 (1)

టోపి మీద తల.

3.4.2 (1)

గడ్డిన ఆవు తినును.

3.4.3 (1)

కోపము చాలానాకు నీ మీద.

3.4.4 (1)

పెద్దది ఆ చాల కుక్క

3.4.5 (1)

3.5 ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయండి.

పొడుగు 3.5.1 (1)

చిన్న 3.5.2 (1)

తొందర 3.5.3 (1)

కొంచెము 3.5.4 (1)

పాత 3.5.5 (1)

**[30]**

**Total: 70 marks**

IEB Copyright © 2013